# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం


Follow

పేజీలు 6

మంగళవారం, జూలై 30, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## లోక్‌సభలో భాజపా విప్‌గా చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి



దిల్లీ: లోక్‌సభలో తమ పార్టీ తరఫున చీఫ్ విప్, విప్‌లను భాజపా నియమించింది. చీఫ్ విప్, 16మంది విప్‌లను నియమించినట్లు భాజపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. చీఫ్ విప్‌గా డా.సంజయ్ జైశ్వాల్‌ను నియమించగా.. విప్‌లుగా తెలంగాణకు చెందిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు పలువురిని నియమించింది. విప్‌లుగా నియమితులైన వారిలో భాజపా ఎంపీలు దిలీప్ సైకియా, గోపాల్‌జీ ఠాకూర్, సంతోష్ పాండే, కమల్‌జీత్ షెరావత్, ధావల్ లక్ష్మణ్‌భాయి పటేల్, దేవుసిన్హ్ చౌహాన్, జుగల్ కిశోర్ శర్మ, కోట శ్రీనివాస్ పుజారి, సుధీర్ గుప్తా, స్మిత ఉదయ్ వాఘ్, అనంత నాయక్, దామోదర్ అగర్వాల్, సతీశ్ కుమార్ గౌతమ్, శశాంక్ మణి, ఖగెన్ ముర్ము నియమిస్తున్నట్లు భాజపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయం కార్యదర్శి డా.శివ్ శక్తినాథ్ బక్షి ఓ ప్రకటన విడుదల చేశారు.



## శ్రీశైలం జలాశయం నుంచి 3 గేట్లు ఎత్తి నీటి విడుదల

**గోదావరి పరీవాహకంలో నెమ్మదిగా పెరుగుతున్న నీటిమట్టం**

హైదరాబాద్, అచ్చంపేట న్యూటౌన్, నాగార్జునసాగర్, భద్రాచలం - : కృష్ణా బేసిన్‌లో వరద ప్రవాహం భారీగా ఉండటంతో రిజర్వాయర్లలో నీటిమట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. గోదావరిలో భద్రాచలం నుంచి 9 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళ్తున్నా ఎగువన ఉన్న రిజర్వాయర్లలోకి ప్రవాహాలు తక్కువగా ఉండటంతో నీటిమట్టాలు నెమ్మదిగా పెరుగుతున్నాయి. కృష్ణా బేసిన్‌లో ఆలమట్టి నుంచి 3 లక్షల క్యూసెక్కులు, తుంగభద్ర నుంచి లక్షా 34 వేల క్యూసెక్కుల నీటిని వదలడంతో పాటు శ్రీశైలంలోకి 4.67 లక్షల క్యూసెక్కుల వరద ఉండటంతో సోమవారం మూడు గేట్లెత్తి నాగార్జునసాగర్‌కు నీటి విడుదల ప్రారంభించారు. మరో 250 టీఎంసీలు శ్రీశైలంలోకి వస్తే నాగార్జునసాగర్, పులిచింతల కూడా నిండుతాయి.

**నిండుకుండలా 'శ్రీశైలం' :** ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. పది రోజుల నుంచి కర్ణాటకలోని తుంగభద్ర, జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల జలాశయం నుంచి 3.08 లక్షల క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 18,267 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 1.40 లక్షలు మొత్తం 4.67 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. శ్రీశైలం జలాశయం పూర్తి సామర్థ్యం 885 అడుగులకు.. సోమవారం సాయంత్రానికి 878.90 అడుగులకు చేరింది. నీటిమట్టం 215 టీఎంసీలు కాగా 182.6050 టీఎంసీలుగా నమోదైంది. దీంతో అధికారులు 3 గేట్లను పది అడుగుల మేర ఎత్తి 76,987 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. తెలంగాణ విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, ఏపీ విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 27,823 క్యూసెక్కుల నీటిని నాగర్జునసాగర్‌కు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాత్రికి నీటిమట్టం ఇంకా పెరిగితే మరిన్ని గేట్లను ఎత్తనున్నట్లు వారు చెబుతున్నారు. శ్రీశైలం నుంచి వరదనీటి రాక పెరగడంతో సాగర్ జలాశయ నీటిమట్టం 512 అడుగులకు చేరింది.



## సభకు సీఎం వాస్తవాలే చెప్పాలి

**ఒప్పందం జరిగింది గృహావసరాల మీటర్ల కోసమే**

**రేవంత్‌రెడ్డి అసలు అంశాన్ని వదిలి మిగతాదే చదివారు**

**బడ్జెట్ పద్దులపై చర్చలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**

హైదరాబాద్: 'మా ప్రభుత్వం రూ.30 వేల కోట్ల రుణం వదులుకునేందుకు సిద్ధపడిందే కానీ, విద్యుత్ సంస్కరణలను అమలు చేసేందుకు నిర్ణయించలేదు. ఇదే విషయాన్ని సభలో మేము చెబితే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏదో తవ్వి తీసినట్లు అసలు విషయాన్ని వదిలేసి ఒప్పందంలోని మిగిలిన అంశాలను చదివి వినిపించారు' అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డి విమర్శించారు. బడ్జెట్ పద్దులపై సోమవారం శాసనసభలో ఆయన మాట్లాడారు. 'గృహావసరాలకు మీటర్లు పెట్టాలని ఒప్పందం జరిగింది. అందులో వ్యవసాయ పంపుసెట్లకు మినహా అనే విషయం స్పష్టంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనకు వీలుగా దాన్ని విస్మరించి మిగిలిన విషయాలను చదివారు. సభకు వాస్తవాలే చెప్పాలి. అప్పులు తెచ్చామంటున్నారు.. అవును తెచ్చాం. తెలంగాణ వచ్చినప్పుడు చాలినంత విద్యుత్ లేదు. ఉత్పత్తి చేయాలి, సామర్థ్యాన్ని పెంచాలి. అవి ఎలా వస్తాయి. అందుకే అప్పులు చేశాం. విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఒప్పందం చేసుకున్న తరవాత జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో కేసులు దాఖలయ్యాయి. తర్వాత కరోనా.. ఇలా ఒకదాని తరవాత మరో సమస్యలు వచ్చాయి. ఆలస్యానికి అవి కూడా కారణాలు.

## న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే

**ఝార్ఖండ్‌లో 18% తక్కువకే బీహెచ్‌ఈఎల్‌కు టెండర్**

**తెలంగాణలో నామినేషన్‌పై ఎలా ఇస్తారు?**

**కమిషన్ విచారణను కొనసాగించాలనే సుప్రీంకోర్టు చెప్పింది**

**అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్: విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే భారాస సభ్యులు అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "జగదీశ్‌రెడ్డి ఆవేదన చూస్తుంటే చర్లపల్లి జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్‌ప్లాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే భారాస సభ్యుల నిజాయతీ బయటకు వస్తుంది. న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే. విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదు? విచారణ కమిషన్ కొత్త ఛైర్మన్‌ను సాయంత్రం నియమిస్తాం.

విద్యుత్ కోతలు ఉండకూడదని గతంలోనే రాజశేఖర్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే హైదరాబాద్‌కు ఆదాయం పెరిగింది. విద్యుత్ వినియోగం ప్రాతిపదికనే విద్యుత్ విభజన జరిగేలా జైపాల్‌రెడ్డి చేశారు. విభజన చట్టంలో లేని స్పీకింగ్ ఆర్డర్‌ను విద్యుత్ విషయంలో జైపాల్‌రెడ్డి ఇప్పించారు. జైపాల్‌రెడ్డి కృషి వల్ల వినియోగం ఆధారంగా తెలంగాణకు 54 శాతం వచ్చేలా విద్యుత్ విభజన జరిగింది. విభజన చట్టంలో తెలంగాణకు 36 శాతం, ఏపీకి 64 శాతం విద్యుత్ వచ్చేలా ఉంది. తెలంగాణను చీకట్ల నుంచి కాపాడింది జైపాల్‌రెడ్డి" అని సీఎం వెల్లడించారు.

**దొరికిపోయారని వారికి అర్థమైంది**

"సోనియా గాంధీ దయ, జైపాల్‌రెడ్డి కృషి వల్ల రాష్ట్రం విద్యుత్ సమస్య నుంచి గట్టెక్కింది. విద్యుత్‌పై విచారణ కొనసాగించాలని సుప్రీంకోర్టు కూడా చెప్పింది. భారాస హయాంలో బీహెచ్‌ఎల్ నుంచి సివిల్ వర్క్స్ వరకు అన్నీ వాళ్ల బినామీలకే ఇచ్చారు. రూ.వేల కోట్ల విలువైన పనుల్లో అవినీతి జరిగింది. విచారణలో వీళ్ల అవినీతి బయటకు వస్తుందనే అడ్డుకుంటున్నారు. న్యాయవిచారణ జరుగుతున్నప్పుడే దొరికిపోయారనే విషయం భారాస నేతలకు అర్థమైంది. జైలుకు వెళ్లాల్సి వస్తుందనే కమిషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారు. విద్యుత్ అంశంలో విచారణ వద్దని మాజీ సీఎం కేసీఆర్ కోర్టుకు వెళ్లారు. విచారణ జరగాల్సిందేనని కోర్టు చెప్పింది.

మీ వాదనలు కమిషన్ ముందు చెప్పండి. కోర్టుల నియమాలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారు. కమిషన్ రద్దు చేయాలన్న వాళ్ల వాదనను కోర్టు తిరస్కరించింది. కేసీఆర్ వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది.. క్లీన్‌చిట్ ఇవ్వలేదు. భద్రాద్రి పవర్‌ప్లాంట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నారు. ఆ ప్రాజెక్టుకు ఏడేళ్లు పట్టింది. యాదాద్రి పవర్ ప్రాజెక్టు 2021 లోపు పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నారు.. ఇప్పటికీ పూర్తి కాలేదు. ప్లాంట్ పూర్తికి మరో రెండేళ్లు పడుతుంది. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల్లో అవినీతి తేల్చడానికే విచారణ కమిషన్ వేశాం. గతంలో నన్ను జైలుకు పంపించినా భయపడలేదు. నిలబడి కొట్లాడాను. వాళ్లు అబద్ధాలు చెప్పడం మానకపోతే.. నేను నిజాలు చెప్పడం మానను" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



## నేడే రెండో విడత రుణమాఫీ

హైదరాబాద్: తెలంగాణలో రెండో విడత రుణమాఫీ ప్రక్రియ మంగళవారం ప్రారంభం కానుంది. అసెంబ్లీ ప్రాంగణం నుంచి సీఎం రేవంత్ రెడ్డి దీన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల హాజరు కానున్నారు. రెండో విడతలో లక్షన్నర వరకు రైతుల రుణాలు మాఫీ చేయనున్నారు. ఈ నగదును రైతుల రుణ ఖాతాల్లో జమచేస్తారు. జులై 19న తొలి విడత రుణమాఫీ చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం రూ.లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో కొన్ని ఆధార్ నంబర్లు తప్పుగా ఉండటం, ఇతర సాంకేతిక కారణాల వల్ల కొందరికి పంపిణీ చేయడంలో ఇబ్బందులు తలెత్తాయి. రెండో విడత రుణమాఫీకి సంబంధించిన నిధులను సిద్ధం చేసిన ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా జమచేయనుంది. మొత్తం రుణమాఫీ ప్రక్రియను ఆగస్టు 15 లేదా ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## రేపు గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం



అగర్తలా: రాష్ట్ర గవర్నర్‌గా ఈ నెల 31న తాను ప్రమాణం చేయనున్నట్లు త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి జిష్ణు దేవ్ వర్మ వెల్లడించారు. అదే రోజు తాను ఆ రాష్ట్రానికి చేరుకుంటానని తెలిపారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా.. ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. త్రిపుర నుంచి ఓ రాష్ట్రానికి గవర్నర్‌గా నియమితులైన తొలి వ్యక్తిని తానేనని వెల్లడించారు. "శనివారం రాత్రి ప్రధాని మోదీ నుంచి కాల్ వచ్చేంతవరకూ నా నియామకం గురించి నాకు తెలీదు. 'మీరు త్రిపుర రాష్ట్రం వెలుపల పనిచేయాల్సి ఉంటుంది' అని మోదీ తెలిపారు. నాకు ఎలాంటి బాధ్యత అప్పగించినా నిర్వర్తించడానికి సిద్ధమేనని ఆయనకు చెప్పాను. తర్వాత తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నుంచి నాకు మరో కాల్ వచ్చింది. నాకు స్వాగతం పలుకుతూ ఆయన ఫోన్ చేశారు. దీంతో తెలంగాణ కొత్త గవర్నర్‌గా నేను బాధ్యతలు స్వీకరించబోతున్నట్లు తెలిసింది" అని జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. గతంలో తాను త్రిపుర ఉప ముఖ్యమంత్రిగా రాజకీయ పదవిలో బాధ్యతలు నిర్వర్తించానని, ఇప్పుడు రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రితో సమన్వయం చేసుకొంటూ.. తన విధులు నిర్వర్తిస్తానని వివరించారు. తన నియామకం.. త్రిపురపై ప్రధాని మోదీకి ఉన్న శ్రద్ధకు నిదర్శనమని ఈ సందర్భంగా అన్నారు.

## మోదీ పద్మవ్యూహం.. భయోత్పాతం!

**ద్రోణ, కర్ణాదులు అభిమన్యుడి ప్రాణాలు తీశారు**

**21వ శతాబ్దపు పద్మవ్యూహంలోనూ ఆరుగురే**

**వారే మోదీ, షా, ధోబాల్, భగవత్, అదానీ, అంబానీ**

**వీరి చేతిలో దేశంలోని అన్ని వర్గాలు ఇబ్బందుల్లో**

**అన్ని రంగాల్లోనూ భయానక వాతావరణమే**

**కులగణన ద్వారా పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టేస్తాం**

**లోక్‌సభలో సుదీర్ఘ ప్రసంగంలో రాహుల్ ధ్వజం**



న్యూఢిల్లీ, జూలై 29: ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి 'ఆధునిక పద్మవ్యూహాన్ని' నిర్మించి.. అందులో ప్రజలను బందీలను చేసి, దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించారని విపక్షనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీలో ఒకే వ్యక్తికి ప్రధాని కావాలనే ఆకాంక్ష ఉంటుందని.. ఒకవేళ రక్షణమంత్రి తాను ప్రధాని కావాలని అనుకుంటే అది సాధ్యపడదని, దాని వెనుక కూడా భయమే కారణం అని.. ఈ విధంగా భయోత్పాతం అనేది దేశంలోని ప్రతి రంగానికి వ్యాపించిందని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం లోక్‌సభలో బడ్జెట్‌పై రాహుల్ గాంధీ 46 నిమిషాల పాటు ప్రసంగించారు.

మహాభారత కాలంలో చక్రవ్యూహం (పద్మవ్యూహం) కమలం పువ్వు మాదిరిగానే ఉండేదని, అందులోకి ప్రవేశించిన అభిమన్యుడి చుట్టూ ద్రోణాచార్యుడు, కర్ణుడు, కృపాచార్యుడు, కృతవర్మ, అశ్వత్థామ, శకుని అనే అరుగురు కలిసి ఉచ్చు బిగించి చంపేసినట్లే.. ప్రధాని మోదీ సారథ్యంలో ఆరుగురు కలిసి చక్రవ్యూహానికి రూపకల్పన చేశారని విమర్శించారు.

21వ శతాబ్దపు ఈ పద్మవ్యూహం కూడా కమలం పువ్వు మాదిరిగానే ఉందని, ఆ చిహ్నాన్ని మోదీ తన ఛాతీ మీద పెట్టుకుంటారని పేర్కొన్నారు. అప్పట్లో అభిమన్యుడి పట్ల జరిగిన పరిణామాలే ఇప్పుడు దేశంలోని యువత, రైతులు మహిళలు, శ్రామికులు, చిన్న వ్యాపారుల పట్ల జరుగుతున్నాయని మండిపడ్డారు. నాడు అభిమన్యుడిని ఆరుగురు కలిసి చంపినట్లే.. ఈనాటి చక్రవ్యూహం కేంద్రంగా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సంఘ్ చీఫ్

- మిగతా 2వ పేజీలో


## అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ అబద్ధాలు

**జవాబు చెప్పలేక తప్పుడు అంశాల ప్రస్తావన**

**ఎల్ఆర్ఎస్ ఉచితమని.. మాట మార్చారు**

**సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం పెడతాం**

**మీడియాతో చిట్‌చాట్‌లో హరీశ్‌రావు**



హైదరాబాద్, జూలై 29: సభా నాయకుడి హోదాలో ఆదర్శంగా ఉండాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని, ప్రజలను పక్క దోవ పట్టించేలా వ్యవహరిస్తున్న సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం పెడతామని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రుణమాఫీపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, రూ.31వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తామని చెప్పి బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు మాత్రమే కేటాయించారని గుర్తు చేశారు. అసెంబ్లీ లాబీలోని ప్రతిపక్ష నేత చాంబర్‌లో సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఇప్పటికే సభను తప్పుదోవ పట్టించేలా మూడు సార్లు మాట్లాడారని, రేవంత్ అబద్ధాలను మీడియా ఎండగట్టాలని సూచించారు.

మేడిగడ్డ దగ్గర కాళేశ్వరంప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదంటూ గత అసెంబ్లీ సమావేశాల్లో సీఎం అబద్ధాలు చెప్పారని ఆరోపించారు. రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక ఒకలా ఉంటే సీఎం మరోలా మాట్లాడారని దుయ్యబట్టారు. తాజాగా విద్యుత్ మీటర్ల అంశంపై శనివారం తప్పుడు పత్రంతో సభను తప్పుదోవ పట్టించారని విమర్శించారు.

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 30 జూలై 2024

# మోదీ పద్మవ్యూహం.. భయోత్పాతం!

- మొదటిపేజీ తరువాయి

మోహన్ భగవత్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్, పారిశ్రామికవేత్తలు అంబానీ, అదానీ అనే ఆరుగురు ఉన్నారని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు.



ఇద్దరు పారిశ్రామికవేత్తల చేతుల్లో సంపద నియంత్రణ.. ఈడీ, ఐటీ, సీబీఐ.. రాజకీయ కార్యనిర్వాహక వర్గం అనేవి దేశాన్ని గుప్పిట్లో పెట్టుకున్న 'చక్ర వ్యూహానికి' గుండెకాయ వంటివని.. ఇవి దేశాన్ని నాశనం చేశాయని వ్యాఖ్యానించారు. అగ్నివీర్ అనే చక్రవ్యూహంలో యువతను లక్ష్యంగా చేసుకున్నారని.. అగ్నివీరులకు పెన్షన్ కోసం బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు పెట్టలేదన్నారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో చిరు వ్యాపారులకు శరాఘాతంగా పరిణమించిన పన్నుల వాత సమస్యను ప్రస్తావించనేలేదని విమర్శించారు. 'చక్రవ్యూహం' శక్తిని బలహీనపరిచేలా యువత, రైతులు, శ్రామికులు, చిరు వ్యాపారులకు దోహదకారిగా ఉంటుందని తాను ఆశించానని, అవేవీ లేకపోగా ఆర్థిక, రాజకీయ శక్తులను మరింత బలోపేతం చేసేలా ఉందని అభివర్ణించారు. ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో పేపర్ లీక్ అంశాన్నే ప్రస్తావించలేదని పేర్కొన్నారు.

కోట్లాదిమందికి నష్టపరిచేందుకు పన్నిన చక్రవ్యూహాన్ని తాము కులగణన చేయడం ద్వారా బద్దలు కొడతామని, భయానక వాతావరణాన్ని పొగొట్టేదాకా తమ పోరాటం కొనసాగుతుందని ఉద్ఘాటించారు. దేశంలోని యువత అర్జున సమానులని, పద్మవ్యూహాన్ని బద్దలు కొడతారని బీజేపీని హెచ్చరించారు. అనంతరం.. రాహుల్ ఎక్స్‌లోనూ ట్వీట్ చేశారు. 'ఆధునిక చక్రవ్యూహం'లో నిరుద్యోగం, పేపర్ లీక్ ద్వారా యువత.. అప్పుల ద్వారా రైతులు, పన్నుల వాత ద్వారా సామాన్య ప్రజలు, అగ్నిపథ్ ద్వారా జవాన్లు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారని.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలు అన్యాయానికి గురయ్యారని ఎక్స్‌లో రాశారు.

### ఏ-1, ఏ-2 అంటే ఓకేనా?

సభలో రాహుల్ గాంధీ తన ప్రసంగంలో భాగంగా ఆధునిక చక్రవ్యూహం వెనుక ఆరుగురు ఉన్నారంటూ మోదీ, షా, భగవత్, ధోబాల్, అంబానీ, అదానీ పేర్లను పేర్కొన్నారు. దీనిపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. జోక్యం చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా సభలో లేని వారి పేర్లను ప్రస్తావించడం సరికాదని రాహుల్‌కు సూచించారు.

స్పందించిన రాహుల్.. "మీరు కోరుకుంటే దోభాల్, అంబానీ, అదానీ పేర్లను నేను ఉపసంహరించుకుంటాను" అని వ్యాఖ్యానించారు. అయితే గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీలను వారి పేర్లతో కాకుండా ఏ-1, ఏ-2గా పేర్కొన్నారు.

"దేశ సంపదపై గుత్తాధిపత్యం చెలాయిస్తున్న ఆ ఇద్దరి పేర్లను నేను సభలో ప్రస్తావించొద్దంటున్నారు. అప్పుడు నేను అదానీ, అంబానీలను ఏ-1, ఏ-2 అని మాత్రమే చెబుతాను. ఇది అమోదయోగ్యమే కదా"? అని రాహుల్ వ్యాఖ్యానించడం గమనార్హం. దీనిపై పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి రిజిజు జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించగా.. రాహుల్, "ఏ-1, ఏ-2లను రిజిజు వెనకేసుకొస్తున్నారు. ఇది ఆయనకు తప్పదు. ఇలా చేయాలని ఆయనకు పెద్దలు నిర్దేశించారు అని ఎద్దేవా చేశారు.

# సభకే రానప్పుడు.. విపక్ష నేతగా ఎందుకు?

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఒకరికి ఇవ్వొచ్చుగా!**

**అధికారం ఉన్నప్పుడు రాజును అనుకున్నారు**

**ఐఏఎసలతోనూ కాళ్లు మొక్కించుకున్నారు**

**కేసీఆర్‌పై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి విమర్శలు**



హైదరాబాద్, జూలై 29: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవడంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. శాసనసభకే రానప్పుడు.. ప్రధాన ప్రతిపక్ష నేతగా బాధ్యతలెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యుల్లోనే ఎవరో ఒకరికి ఆ అవకాశం ఇవ్వొచ్చు కదా! అని అన్నారు. సోమవారం శాసనసభలో డిమాండ్లపై చర్చ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, "పదేళ్ల మీ స్థాయి (బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేల) ఏంటో అందరికీ తెలుసు. సీఎం మీకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. నేను రాజును, నా తర్వాత నా కొడుకు రాజు అవుతాడు అనుకున్నాడు. రాష్ట్రాన్ని రాజులాగా, దేశంలో తెలంగాణ భాగం కాదన్నట్లుగా పాలించాడు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మంత్రులు, ఎంపీలతోపాటు ఐఏఎసలతోనూ కాళ్లు మొక్కించుకున్నాడు" అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలో ఓట్లన్నీ బీజేపీకి వేయించారని ఆరోపించారు. ఛత్తీసగఢ్‌తో తక్కువ ధర కే ఒప్పందం చేసుకున్నా.. చెల్లింపులు చేయకపోవడం వంటి కారణాలతో ఆ రాష్ట్రం కరెంట్ ఆగిపోయిందని తెలిపారు. పైగా ఛత్తీసగఢ్ నుంచి కరెంట్ కొంటామని కారిడార్ బుక్ చేసుకొని, కరెంట్ తెచ్చుకోకున్నా.. చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. విద్యుత్తు రంగంలో బాధ్యతారాహిత్యంతో నిర్ణయాలు తీసుకున్నారని మండిపడ్డారు. దేశంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినప్పటికీ సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ప్లాంట్ కట్టారని విమర్శించారు.

దేశంలో పవర్ ప్లాంట్లన్నీ బొగ్గు గనుల ఉదరభాగంలో కడతారని, కానీ.. దామరచర్లలో యాదాద్రి ప్లాంట్ నిర్మాణం మాత్రం బొగ్గు గనులకు 250 కిలోమీటర్ల దూరంలో చేపడుతున్నారని అన్నారు. యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్‌ల పనులను నామినేషన్ పద్ధతిలో అప్పగించారని, ఈ ప్లాంట్‌లలో సబ్ కాంట్రాక్ట్‌లన్నీ కూడా తమ వారికే కట్టబెట్టారని ఆరోపించారు.

### కేసీఆర్ అవసరం లేదు.. మేమే ఎక్కువ

"శాసనసభలో మీతో చర్చించడానికి కేసీఆర్ అవసరంలేదు.. మీకు మేమే ఎక్కువ" అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి.. అధికారపక్ష సభ్యులనుద్దేశించి అన్నారు. పద్దులపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ, "కరెంట్ తీసుకుంటారా? లేదా? అని ఎన్‌టీపీసీ 4 నెలలుగా లేఖలు రాస్తోంది. అధికారంలో ఉన్నది మీరే. ఇంకా అధికారంలోకి వచ్చామనే భావన మీలో కలగడం లేదు. ఛత్తీసగఢ్ కరెంట్ యూనిట్‌కు రూ.3.90కే వస్తే.. ఎన్‌టీపీసీ కరెంట్‌కు రూ.5.60 అవుతాయి. ఒక ప్రభుత్వరంగ సంస్థ మరో ప్రభుత్వరంగ సంస్థతో ఒప్పందం చేసుకున్నా, నామినేషన్‌పై పనులు అప్పగించినా నష్టాలేముంటాయి?" అని ప్రశ్నించారు. రైతుల మోటార్లకు మీటర్లు పెడితే రూ.30 వేల కోట్లు ఇస్తామని కేంద్రం చెప్పినా తాము వినకుండా.. ఆ మొత్తాన్ని వదులుకున్నామని చెప్పారు.

## అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ అబద్ధాలు

- మొదటిపేజీ తరువాయి

ఉదయ్ ఒప్పందంలో తనకు కావాల్సిన వాక్యాలు చదివి మిగతావి వదిలేశారని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకోలేదని స్పష్టం చేశారు. ఉమ్మడి ఏపీలో పోతిరెడ్డిపాడు విస్తరణ కోసం నాటి వైఎస్ ప్రభుత్వం జీవో ఇచ్చినప్పుడు పదవుల కోసం పెదవులు మూసుకున్నామన్న రేవంత్ ఆరోపణ వాస్తవం కాదని, అప్పుడు తాము మంత్రులమే కాదని వెల్లడించారు. అప్పటి ప్రభుత్వం నుంచి బీఆర్ఎస్ వైదొలగడానికి.. ఇది కూడా ఒక కారణమన్నారు. తమ ప్రశ్నలకు జవాబులు దొరకనప్పుడల్లా సీఎం తప్పుడు అంశాలు ప్రస్తావిస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ మాదిరిగా రాజీనామాలు, త్యాగాలు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఇంకెవరికైనా ఉందా? అని ప్రశ్నించారు. 14 ఏళ్ల ఉద్యమంతో కేసీఆర్ తెలంగాణ సాధించకపోతే రేవంత్‌రెడ్డి ఇప్పటికీ చంద్రబాబుతోనే ఉండే వారని సీఎం, పీసీసీ అధ్యక్ష పదవులు దక్కేవి కాదన్నారు.

"జైపాల్‌రెడ్డి పెద్ద తెలంగాణ వాది.. తాను చిన్న తెలంగాణ వాదిని అన్నట్టుగా రేవంత్ గొప్పలు చెబుతున్నారని.. ఆ రోజు తెలంగాణ కోసం 36 పార్టీలను ఒప్పించింది కేసీఆరా? జైపాల్ రెడ్డా? తెలంగాణ ఏర్పాటు ఖాయమన్న వాతావరణం ఏర్పడ్డాకే రేవంత్ తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారు" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని వ్యాఖ్యానించడం.. రేవంత్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. గతంలో ఎల్ఆర్ఎసను ఉచితంగా అమలు చేస్తామన్న రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు మాట మార్చి చార్జీలు వసూలు చేసేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు.

## బస్సులు పెంచాలంటూనే.. ఆటో డ్రైవర్లపై మొసలి కన్నీరెందుకు?: సీతక్క



హైదరాబాద్: ఆటో డ్రైవర్ల సంక్షేమం గురించి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్.. తాజా బడ్జెట్‌లో డబ్బులు కేటాయించలేదని భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆక్షేపించారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ఇబ్బందులు వస్తున్నాయని, బస్సుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ వ్యాఖ్యలతో విభేదించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క.. భారాస నేతలు ఓ వైపు బస్సులు పెంచాలంటూనే.. మరోవైపు ఆటో డ్రైవర్లపై మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టే రాజకీయం చేయొద్దని హితవు పలికారు. ఈ క్రమంలో మంత్రి సీతక్కకు ఏమీ తెలియదని, ఆమెకు నాలెడ్జ్ లేదన్న కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు సభలో దుమారం రేపాయి. తనకు కౌశిక్ రెడ్డిలా దురాలోచనలు, దురహంకారమైన నాలెడ్జ్ లేదని సీతక్క కౌంటర్ ఇచ్చారు. మహిళా మంత్రిపై కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తగవని, క్షమాపణ చెప్పాలని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి యుద్ధానికి వచ్చినట్లుగా ఉందన్న శాసనసభాపతి ప్రసాద్‌కుమార్.. మహిళా మంత్రిని అలా అనడం తగదన్నారు. తనకు వేరే ఉద్దేశం లేదని, మంత్రి సీతక్కపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని కౌశిక్‌రెడ్డి తెలిపారు. ఆటో డ్రైవర్లను కాపాడుకోవాలన్న ఆయన.. ఆర్టీసీలో ఆటోమెటిక్ టికెట్ యంత్రాలకు ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో టెండర్లు ఎందుకు పిలిచారని ప్రశ్నించారు. ఫ్లై యాష్ వ్యవహారంలో అక్రమాలు జరుగుతున్నాయని, లారీలు ఓవర్ లోడ్‌తో వెళ్తుంటే రవాణా మంత్రికి బాధ్యత లేదా అని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.

## వాణిజ్య పన్నుల స్కామ్ సీఐడీ చేతికి..

### సీసీఎస్ నుంచి బదలాయించిన ప్రభుత్వం


హైదరాబాద్, జూలై 29 : రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలోని వస్తు సేవల పన్ను(జీఎస్టీ) కుంభకోణం కేసును ప్రభుత్వం సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస) నుంచి నేర పరిశోధన విభాగం(సీఐడీ)కు బదలాయించింది. ఈ స్కామ్‌లో మరింత లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని సంస్థల భాగస్వామ్యం ఉండడం, ఏకంగా రూ.1400 కోట్ల కుంభకోణం కావడంతో.. సీఐడీకి అప్పగించింది. ప్రాథమిక విచారణ మేరకు ఈ కేసులో మాజీ ప్రధాన కార్యదర్శి(సీఎస్) పాత్ర ఉన్నట్లు తేలడంతో.. సీఐడీ దర్యాప్తు పూర్తయితే.. ఆయన చుట్టూ ఉచ్చు బిగుసుకోవడం ఖాయమని తెలుస్తోంది.



## బదిలీపై వెళ్తున్న కార్యదర్శి కి ఘన సన్మానం

బోయినపల్లి జూలై 29: బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి షబానా సుల్తానీయ బదిలీ పై రామన్నపేటకు వెళుతున్న సందర్భంగా ఘనంగా సన్మానించరు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి ఐదు సంవత్సరాలు సేవలు అందించిన కార్యదర్శి కి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూరుగుల నందయ్య,మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య,మాజీ వార్డు సభ్యులు పాలోజు రాజేంద్ర ప్రసాద్, నల్లాల పద్మ, భూర్గూల రాధ,సవనపెల్లి భాగ్యలక్ష్మి, సంధ్య,కవిత,అహల్య, భాగ్యలక్ష్మి, వరలక్మి, అనిత,రామరాజు, లక్మి,నల్లాల మల్లయ్య,బాలరాజు,వెంకటి,రమేష్, మహేందర్, శ్రీకాంత్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించిన కార్పోరేటర్ ఆకుల నర్మదా నరసన్న



కరీంనగర్ జులై 29(వాయిస్ టుడే )11 డివిజన్ లోని గౌతమ్ నగర్ లో కొత్తగా ఎస్ డబ్లు జి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించిన 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... చాలా సంవత్సరాలుగా డ్రైనేజీ లేక నీరు రోడ్డుపై నిలిచి పోయి కాలనీ ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణంతో ఇబ్బందులు తొలగిపోతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ యాదగిరి, శ్రావణ్ తో పాటు స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట జూలై 29 (వాయిస్ టుడే): మున్సిపల్ పరిధిలోని స్థానిక పాత మార్కెట్ నందు ఎం.హెచ్.డి హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో "చలో ఢిల్లీ" పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఒకటి, రెండు తేదీలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరుగుతుందని, ఇప్పుడైనా ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల నుండి నాన్చుతున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాలేశ్వరపు సాల్మన్ మాదిగ, హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, మాదిగ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, ఎస్ అంజి, గుల్లి అయాన్, దొడ్డే మహేందర్, దొడ్డే రాకేష్, గజ్జల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితెల ప్రణవ్ కృషి

### ఆగస్టు ఫస్ట్ నుంచి హైదరాబాద్‌కు బస్సు సర్వీస్



జమ్మికుంట జూలై 29 (వాయిస్ టుడే): జమ్మికుంట నుండి హైదరాబాదుకు ప్రత్యేకంగా బస్సు నడిపేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఓడితెల ప్రణవ్ తెలిపారు. జమ్మికుంట నుంచి హైదరాబాదుకు ప్రత్యేకంగా బస్సులు లేకపోవడంతో జమ్మికుంటకు చెందిన వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రముఖ దినపత్రికలో ఇటీవల ప్రచురితం కావడంతో ఈ సమస్యను ప్రణవ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వివరించారు. దీంతో పొన్నం తక్షణమే స్పందించి ఆర్టిసి అధికారులతో మాట్లాడి జమ్మికుంట నుండి హైదరాబాద్ కు గతంలో నడిపిన మాదిరిగానే బస్సులను ఉదయం, మధ్యాహ్నం బస్సులు నడిపించాలని ఆర్టిసి ఉన్నతాధికారులకు సూచించారు. అలాగే జమ్మికుంటకు నడుపుతున్న మినీ బస్సుల స్థానంలో కొత్త బస్సులు నడిపించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. జమ్మికుంట ప్రాంత ప్రజల రవాణా అవసరాలను గుర్తించి ఆర్టిసి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేలా, రవాణా శాఖ మంత్రి పొన్నం దృష్టికి తీసుకువెళ్లేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ కు, జమ్మికుంట ప్రాంత ప్రజలు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా కల్లేపల్లి లక్ష్మయ్య నియామకం



కరీంనగర్ జులై 29(వాయిస్ టుడే )కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మొగిలిపాలెం మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది కల్లేపల్లి లక్ష్మయ్య నియమిస్తూ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ చైర్మన్లుగా వడ్లూరి కృష్ణ, ప్రదీప్ కుమార్ రాజు కన్వీనర్లుగా కొత్తకొండ శంకర్, లింగంపల్లి శ్రీకాంత్, ఎండి నవాజ్, జాయింట్ కన్వీనర్లుగా తుమ్మ ప్రభాకర్ రాయికంటి కుమార్, ఐతు సృజన్, బొడ్డు రాజు, ముఖ్య సలహాదారులుగా సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, లుక్కా రాజేశం, ఎస్ కిషన్ ల ను నియమించారు. జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ స్టేట్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్ ఈ నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## నాటు వైద్యులను నమ్మి ఆరోగ్యం పాడు చేసుకోవద్దు

### డాక్టర్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్

కరీంనగర్ జులై 29(వాయిస్ టుడే )ఫైల్స్, ఫిషర్, పిస్టులా లాంటి జబ్బులతో బాధపడుతున్న రోగులు నాటు వైద్యులని నమ్మి ఆరోగ్యం పాడు చేసుకోవద్దు అని ప్రముఖ లాప్రోస్కోపిక్, లేజర్ చికిత్స నిపుణులు డాక్టర్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని మైత్రి కన్వెన్షన్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న సౌత్ ఇండియా రీజనల్ కొలొరెక్టల్ కాన్ఫరెన్స్ ప్రోక్ట్రోదాస్ 2024 సదస్సులో ఆయన మాట్లాడుతూ ఫైల్స్, ఫిషర్, ఫిస్టులా వ్యాధులకు అత్యధునిక లేజర్, స్టాప్లర్ లాంటి ఇవ్వాసివ్ పద్దతులు ద్వారా నొప్పి లేకుండా ఆపరేషన్ చేసి బాధితుడిని ఒకరోజులోనే డిశ్చార్జ్ చేయవచ్చొన్నారు. ఈ విధానం రోగికి పూర్తి స్థాయిలో సురక్షితమైనదన్నారు. ఈ సదస్సులో దేశ నలుమూలల నుండి వచ్చిన ప్రముఖ కోలోరెక్టల్ వైద్య నిష్ణాతులు వివిధ అంశాల గురుంచి వివరించారు. లైఫ్‌లైన్ హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్ నుండి వివిధ సర్జరీలను ప్రత్యేకంగా ప్రదర్శించి ఈ సదస్సులో పాల్గోన్న వైద్యులకు వివిధ శస్త్ర చికిత్స పద్దతులపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన దాదాపు 100 మంది సీనియర్ కొలొరెక్టల్ నిపుణులు, 400 మంది సర్జన్స్‌తోపాటు కార్యక్రమ నిర్వహణ చైర్మెన్ డా. రవీందర్ రావు, కార్యదర్శి డా. ప్రదీప్ కుమార్, కోశాధికారి డా. అరుణ్ కటారి, ఐఎస్‌సిపి కార్యదర్శి డా. అదుకర్, డాక్టర్లు శాంతి వర్ధని. గంగా ఇంకర్, శ్రీనివాస్, ప్రశాంత్, చల్మెడ వైద్య కళాశాల డైరెక్టర్ వి. సూర్యనారాయణ రెడ్డి, టీజీఎంసి సభ్యులు డా. రాజ్ కుమార్, డా. నరేష్ తదితర వైద్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అంశంపై బీజేపీ వైఖరి విరమించుకోవాలి

**వర్గీకరణకు ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోం**

**వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పును అన్ని రాజకీయ పార్టీలు గౌరవించాలి**

**టీజీ, ఏపీ రాష్ట్రాల మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్.**



సికింద్రాబాద్, జులై 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ వర్గీకరణ అంశంపై బీజేపీ వైఖరిని విరమించుకోవాలని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మాల సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. వర్గీకరణకు ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించింది. 341 ఆర్టికల్, సుప్రీంకోర్టు తీర్పును అన్ని రాజకీయ పార్టీలు గౌరవించాలని కోరింది. రెండు తెలుగు రాష్ట్రాల మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద ఆగస్టు 9న జరిగే మాలల మహాధర్నా కు హలో మాల చలో ఢిల్లీ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని మాల మాల ఉపకులాల సంఘాలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్న బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఇతర రాజకీయ పార్టీల విధానాన్ని తీవ్ర తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సామాజిక న్యాయం పేరుతో కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం ఎస్సీలను విడగొట్టి విచ్ఛిన్నం చేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అగ్రవర్ణ కుట్రలను అర్థం చేసుకోలేని మాదిగలు మాలలను శత్రువులుగా చూడడం బాధాకరమని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. 30 సంవత్సరాలుగా సాధ్యం కానీ ఎస్సీ వర్గీకరణ అంశాలను భుజాన వేసుకొని ఎస్సీలను విభజించి రాజ్యాధికారం కు దూరం చేయాలని బిజెపి చూస్తుందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీలు ఈ వర్గీకరణ అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఇలాంటి రాజకీయ పేరిత విచ్ఛిన్నవాదుల డిమాండ్లు వస్తాయని ముందే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పసిగట్టి వర్గీకరణ లాంటి అంశాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చట్టాలను రూపొందించారని తెలిపారు. మాల మాదిగలను ఏక తాటిపైకి తెచ్చి దళితులను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వర్కింగ్ చైర్మన్ మంత్రి నరసింహయ్య, కో చైర్మన్లు గడ్డం సత్యనారాయణ, వైస్ చైర్మన్లు దాసరి, నర్మేట మల్లేష్, సక్కి గంగాధర్, సిద్దేష్ నగేష్, జి రమేష్, నాగేశ్వరరావు, చెన్నకేశవులు, యాదయ్య, సత్యనారాయణ, అనురాధ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్పేట్ మహంకాళి దేవాలయంలో బోనాల పండుగ అత్యంత వైభవంగా జరిగాయి. బీజేపీ యువ మోర్చా నాయకుడు తోపు పృథ్వి గౌడ్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ సంస్కృతిలో భాగమైన బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని ఆయన కోరుకున్నారు. – అంబర్పేట ( వాయిస్ టుడే)

## తార్నాకలో ఘనంగా ఫలహార బండి ఊరేగింపు



సికింద్రాబాద్, జులై 29 (వాయిస్ టుడే ప్రతినిధి): బోనాల వేడుకల్లో భాగంగా సోమవారం రెండవ రోజు ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు జోరుగా జరిగాయి. దీనిలో భాగంగా తార్నాక లంబడిబస్తీలో నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పోతురాజుల విన్యాసాలు, యువత నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి , జిల్లా నాయకులు వీరన్న, నిర్వాహకులు శ్రీనివాస్ నాయక్, గోపాల్ నాయక్, నరసింహా నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు వీసీలను, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి

**ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహకి వినతిపత్రం**



సికింద్రాబాద్, జులై 29 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీ లకు వీసీ లను, నియమించాలని అలాగే టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సోమవారం రోజు ఓయూ జెఏసి, కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో విద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సిహ ని కలసి వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీ లలో ఇంచార్జ్ ఐఏఎస్ ల పాలన వలన అకడమిక్, పరిశోధన పరమైన అభివృద్ధి కుంటు పడుతుందని, పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఐఏఎస్ లు అందుబాటులో ఉండకపోవడం వలన విద్యార్థుల సమస్యలను పరిష్కారించే వారు కరువయ్యారని అందువల్ల తెలంగాణ రాష్ట్రంలోనీ అన్ని ప్రభుత్వ యూనివర్సిటీ లకు వైస్ ఛాన్సులర్ లను వెంటనే నియమిచాలని కోరారు. యూనివర్సిటీ లకు నియమించే వైస్ ఛాన్సులర్ లను ఎటువంటి రాజకీయ జోక్యం, అవినీతి కి ఆస్కారం లేని అకడమిక్, పరిశోధన రంగాలలో అనుభవం కలిగిన ప్రొఫెసర్లను మాత్రమే నియమించాలని అన్నారు. అలాంటి వారు మాత్రమే విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుంటారని, యూనివర్సిటీ లను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతారనీ అన్నారు. యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను, ఎస్సి ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులిగంటి సురేష్, పులిగంటి వేణు కాంగ్రెస్ నాయకులు, శివశంకర్, రాజు, రవి, శ్రీనివాస్, కుమార్, చందు, బాలు, వేణు, సూరి, అజయ్, ప్రశాంత్, మహేష్, సంతోష్, ప్రవీణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైలు కార్యకలాపాల భద్రతపై సమీక్షించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్




సికింద్రాబాద్, జులై 29 (వాయిస్ టుడే ప్రతినిధి): దక్షిణ మధ్య రైల్వే పరిది లోని రైలు రాకపోకల కార్యకలాపాల భద్రతపై సమీక్షా సమావేశాన్ని సోమవారం సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నిర్వహించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్ మొత్తం ఆరు డివిజన్‌ల కు సంబదించిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమీక్షలో అరుణ్ కుమార్ జైన్ జోన్‌లో రైలు కార్యకలాపాల భద్రతను సమీక్షించారు. రైళ్ళ రాకపోకలకు /రవాణా లో ఆటంకం కలిగించే ఏదైనా అసాధారణ సంఘటనలను నివారించేందుకు గాను భద్రతా విధానాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, పర్మినెంట్ వే మెయింటెనెన్స్ సిబ్బంది మొదలైన రన్నింగ్ సిబ్బందికి క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఇంజినీరింగ్, మెకానికల్ మరియు సిగ్నలింగ్ పరికరాలు మొదలైన వాటికి సంబంధించిన భద్రతా వస్తువుల లభ్యతపై కూడా ఆయన సమగ్రంగా సమీక్షించారు. అరుణ్ కుమార్ జైన్ సిబ్బంది పని వేళ లపై చర్చించారు, సిబ్బందికి సరైన విశ్రాంతిని ఖచ్చితంగా ప్లాన్ చేయాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు.

ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ ఎస్పీఎం (స్పీడో–మీటర్) యాప్‌ను ప్రారంభించారు. ఈ ఎస్పీఎం యాప్ అనేది అంతర్గతంగా అభివృద్ధి చేయబడిన అప్లికేషన్ అని, ఇది భద్రత మరియు సమయపాలన కోసం సిబ్బంది పనితీరును అంచనా వేస్తుందనీ, రైళ్లలో వేగం, బ్రేకింగ్ దూరం, సిగ్నల్ పాటించడం మొదలైనవాటిని తనిఖీ చేయడం ద్వారా, దృశ్య మరియు కంప్యూటర్ రిపోర్ట్స్ అంచనా ప్రక్రియలో సహాయ పడతాయని తెలిపారు. ఎస్పీఎం యాప్ వివిధ అంశాలలో సిబ్బంది పనితీరు యొక్క సమగ్ర విశ్లేషణను సులభతరం చేస్తుందనీ, రైలు కార్యకలాపాలలో భద్రత మరియు సమయపాలన యొక్క ప్రమాణాలను నిర్ధారిస్తుందనీ, తక్కువ వ్యవధిలో వివరణాత్మక విశ్లేషణను పొందడానికి ఎస్పీఎం ఒక విశేషమైన సాధనంగా ఉపకరిస్తుందని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. యాప్ భద్రతను మాత్రమే కాకుండా లోకో యొక్క కదలిక, వేగం ఇతర అంశాలను పర్యవేక్షించడం లో ఎంతో సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల ప్రధాన అధిపతులు, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనంజయులు మొదలగు వారు పాల్గొన్నారు.



## ఉప్పల్ భగాయత్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

**కార్పొరేటర్ మంద ముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి**

**మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కోరిన అసోసియేషన్ సభ్యులు**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ భగాయత్ లోని హెచ్ఎండిఏ లే అవుట్ గల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ని ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు ఉమ్మడిగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ



ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న అభివృద్ధి, కల్పించాల్సిన సౌకర్యాలు, నిర్మించాల్సిన భవనాలు, ఏర్పాటు చేయాల్సిన కాంప్లెక్స్ లు, ఇతర వాటికి సంబంధించిన అనేక అంశాలను ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ అసోసియేషన్ ప్రతినిధులు రజిత పరమేశ్వర్ రెడ్డి కలిసి పలు విషయాలను వివరించారు. ఉప్పల్ భగాయత్ లో గల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి ఈ లేఔట్ లో ఉన్న ఎనిమిదిన్నర ఎకరాల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డిని కోరారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి భగాయత్ లోని హెచ్ఎండిఏ లే అవుట్ లో ఉన్న అన్ని రకాల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయనున్నట్లుగా ఈ సందర్భంగా ఆమె తెలిపారు.లే అవుట్ లోని ఎనిమిదిన్నర ఎకరాల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ నిర్మాణం కూడా చేసేలా కృషి చేయనున్నట్లుగా అసోసియేషన్ ప్రతినిధులకు రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈగ సంతోష్ ముదిరాజ్ ,నిధానకవి సుధాకర్ ,సోమ్ జంగయ్య ,గౌరిగ రాజేష్ ,సోమ్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా విధానంలో సమూల మార్పు కోసం సీఎం కృషి

**తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి**

సికింద్రాబాద్, జులై 29 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ విద్యా విధానంలో సమూల మార్పు కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి అన్నారు. సోమవారం ఫోరం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చిక్కడపల్లి లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కత్తి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వారోత్సవాలను ప్రతి కళాశాలలో నిర్వహించాలని కోరారు. మోడల్ స్కూల్స్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులతో పాటు నిబంధనలకు అనుకూలంగా ఉన్నవారికి వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందికి 12 నెలల గౌరవ వేతనం ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి వేణు, శ్రీనివాస్ రెడ్డి, గోపీనాథ్, అక్రమ్, ఫరీద్, తిరుపతి, రవి, జనార్ధన్, ఆంజనేయులు, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ అత్యంత వైభవంగా జరిగిన సందర్భంగా బోరబండ కార్పొరేటర్ ను సన్మానం

జూబ్లీహిల్స్ 29 జూలై (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్లో నిన్న ఆదివారం రోజు జరిగిన ఆషాడ మాసం బోనాల పండుగ మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా పసియుద్దిన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా చాలా ఘనంగా నిర్వహించినందుకు వారికి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపిన బోరబండ నల్ల పోచమ్మ కమిటీ సభ్యులు వారు మాట్లాడుతూ పది సంవత్సరాల నుంచి బోనాల ఉత్సవాలు జరుపుతామని ఆయన తెలిపారు ఆనంద్ లక్ష్మణ్ గౌడ్ రవీందర్ శంకర్ పద్మారావు సురేందర్ గోగుల వెంకటేష్ నర్సింగ్ ఆర్టిపి వెంకటేష్ .. ప్రవీణ్ ప్రవీణ్ గౌడ్, లఖన్ .సంతోష్ కాంగ్రెస్ నాయకులు నరసింహ మహేష్ మహేందర్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రజలు ప్రశాంత వాతావరణంలో బోనాల వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి: జులై 29(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో బోనాల ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలిపారూ. అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని, బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని మతాల వారు అంగరంగా వైభవంగ పండుగల జరుపుకునేల కృషి చేస్తున్నారని గాంధీ తెలిపారు. తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. బోనాల సందర్భంగా ఆయా గుడుల వద్ద అన్ని విధాలా మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించమని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశామని, బోనాల పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేవిదంగా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గాంధీ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, పద్మారావు, మల్లేష్, ఫక్రుద్దీన్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, జులై 29(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గం కెపిహెచ్బి కాలనీ నివాసి కొత్తగొల్ల రమేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో ఏంగిల్ విల్స్ హాస్పిటల్స్ మూసాపేట్ లో మరియు కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ నివాసి వేశ్నో సోహాన్ దాస్(74) దాస్ పక్షవాతం రావడం వలన కూకట్ పల్లి లోని రాందేవ్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్నారు. చికిత్స అనంతరం కొత్తగొల్ల రమేష్ మరియు సోహాన్ దాస్ కుమారుడు రాము కూకట్ పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహయనిధికి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు దరఖాస్తు చేసుకున్నారు. బండి రమేష్ సహకారంతో కొత్తగొల్ల రమేష్ కు రూ.30 వేలు అదేవిధంగా సోహన్ దాస్ కు రూ.12 వేలు 000 మంజూరయ్యాయి. సంబంధిత బాధితులకు చెక్కును జీవీఆర్ కార్యాలయంలో బండి రమేష్ కొత్తగోల్ల రమేష్ మరియు వేశ్నో రాము లకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్, ఫణి కుమార్, వాసు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు ముఖ్యమంత్రికి, బండి రమేష్ కు మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

### కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్



కూకట్‌పల్లి, జులై 29(వాయిస్ టుడే) ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు సంబరాలు కొనసాగు తున్నాయి. మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ లో సోమవారం బండి రమేష్ ఇతర బస్తి నాయకుల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహంతో పాటు పలహారం బండిని ఊరేగించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు వివిధ దేవుళ్ళ వేషధారణలు డీజే సౌండ్స్, మిరు మిట్లు గొలిపే విద్యుత్ దీపాలు, డప్పుల మోతలతో అమ్మవారి జయజయ ధ్వనులతో బస్తీలు మోతమోగాయి ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మరియు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కర్క వేణుగోపాల్ ముఖ్య అతిధులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అనంతరం పలహారం బండిని ప్రారంభించారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో, తివారి, లక్ష్మణ్ రాజు ముదిరాజ్, డిజైన్ అధ్యక్షులు రమేష్, మాధురి రాము, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నేటి విద్యార్థుల్లో లోపిస్తున్న క్రమశిక్షణ

ఇష్టానుసారంగా 'హెయిర్ కటింగ్'

చెడుఅలవాట్ల బారినపడి యువత ఎంజాయ్ మెంట్

చూసి చూడనట్టుగా తల్లిదండ్రులు

ఉపాధ్యాయులను లెక్కచేయని విద్యార్థులు, తల్లిదండ్రులు

బీసీటీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: నేటి విద్యార్థుల్లో నాటనాటికి క్రమశిక్షణ లోపిస్తుందని బీసీటీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆధునిక యుగంలో పెరిగిన టెక్నాలజీతో.. సోషల్ మీడియాతో... విద్యార్థులు ప్రక్కదారి పడుతున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రుల మాటలను వినడం లేదని, వారికి ఎదురు తిరుగుతున్నారని తెలిపారు. క్రమశిక్షణ లోపంతో ఎంజాయ్ చేస్తున్న విద్యార్థులను సరైన దారిలో పెట్టడంలో ఉపాధ్యాయులకు కత్తి మీద సాముగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఖమ్మం జిల్లాలోని పాఠశాలలో విద్యార్థుల హెయిర్ కటింగ్ నేపథ్యంలో జరిగిన సంఘటనలో ఉపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు సాంబమూర్తి తెలిపారు. ఇటీవల కాలంలో చాలామంది విద్యార్థులు ఇష్టానుసారంగా భయంకరమైన పరిస్థితులలో హెయిర్ కటింగ్ చేసుకుని బడులకు రావడం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. ఇలా భయంకరమైన కటింగ్ తో బడికి వచ్చిన విద్యార్థులను క్రమశిక్షణతో బడికి వచ్చే ఇతర విద్యార్థులు అనుకరిస్తుండడం ఆందోళన రేకెత్తిస్తోందని తెలిపారు. ఇలా భయంకరమైన హెయిర్ కటింగ్ తో బడికి వచ్చే విద్యార్థులు చెడు అలవాట్ల బాటలో పయనిస్తున్నారని తెలిపారు. ఈ కటింగ్ ఏంటి.. అని విద్యార్థులను టీచర్లు అడిగినప్పుడు సెలూన్ లో మా నాన్న దగ్గర ఉండి చేయించిండు సార్ అంటూ చాలామంది విద్యార్థులు బదులిస్తున్నారని తెలిపారు. తమకు స్టైయిల్ కటింగ్ చేస్తేనే మీ దుకాణాలకు వస్తాం.. మాకు ఇష్టం ఉన్నట్టు చేయాలి అని పలువురు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారని సెలూన్ దుకాణాల వారు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఇలా భయంకరమైన కటింగ్ లతో బడికి వచ్చే అలవాటును మానిపించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రైవేటు బడులకు పంపించే విద్యార్థుల తల్లిదండ్రుల తీరును ప్రభుత్వ బడులకు విద్యార్థులను పంపించే తల్లిదండ్రులు గమనించి తమ తమ పిల్లల భవిష్యత్తుకు చక్కటి దారులు వేయాలని కోరారు. కటింగ్ తో పాటు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా తమ తమ పిల్లలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ బడులలో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ను, ఉపాధ్యాయుల సూచనలను తప్పనిసరిగా తల్లిదండ్రులు పాటిస్తే ఆశించిన ఫలితాలు ఉంటాయని సాంబమూర్తి తెలిపారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు అండగా నిలబడినప్పుడు మాత్రమే విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులలో, తల్లిదండ్రులలో నమ్మకాన్ని పెంచుకునే విధంగా తమ విధులను నిర్వర్తించాలని కోరారు. సమస్యలు తలెత్తినప్పుడు మాత్రమే సస్పెన్షన్లతో స్పందించకుండా డిసిప్లేన్ అంశంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాంబమూర్తి తెలియజేశారు.



## మృతిచెందిన వారి కుటుంబాలకు చైర్మన్ పరామర్శ

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ఐనవోలు మండల కేంద్రానికి చెందిన టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు పల్లకొండ చిన్న మల్లయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా వారి పార్థివదేహానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు నివాళులు అర్పించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ పాషా కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మరియు పళ్లకొండ సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతు వుండగా వారిని కూడా చైర్మన్ మార్నేనీ రవీందర్ పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. వీరి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఉన్నారు.

## నేడు నేరేడుచర్లలో జరగనున్న మహిళా సమాఖ్య జిల్లా విస్తృత జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

### జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి విజ్ఞప్తి



సూర్యాపేట /నేరేడుచర్ల: జూలై29( వాయిస్ టుడే ప్రతినిధి) నేరేడుచర్ల లో జరగనున్న మహిళా సమాఖ్య విస్తృత జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి కోరారు. సోమవారం నాడు నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి చేసిన పత్రిక ప్రకటనలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన ఈ 10 సంవత్సరాల కాలంలో మహిళలపై దాడులు అత్యాచారాలు పెరిగిపోయాయని ముఖ్యంగా నేరేడుచర్ల పాలకీడు గరిడే పల్లి మండల కేంద్రంగా మహిళా షీ టీం ఏర్పాటు చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్ర%శీ% లో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ప్రచారంలో నేటి ముఖ్యమంత్రి 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు 2500 ఇస్తామని చేసిన ప్రకటనను అమలు చేయాలని దారిద్ర రేఖకు దిగువన జీవిస్తున్న మహిళలు అందరికీ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, నేరేడుచర్లలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న అందరికీ పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని ఆమె కోరారు. గృహ జ్యోతి పథకంలో ఇంకా అనేకమంది లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం అందుబాటులోకి రాలేదని వారందరినీ గుర్తించి 200 లోపు యూనిట్ల విద్యుత్తు వాడుకునే వారికి ఉచిత విద్యుత్ తో పాటు 500 రూపాయలకే గ్యాస్ పథకం అందుబాటు లోకి వచ్చే విధంగా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని,అనేకమంది వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు రేషన్ కార్డు కొరకు మరియు పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకుని ఉన్నారని వారందరికీ ప్రభుత్వసంక్షేమ పథకాలు అందుబాటులోకి తేవాలి అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ ప్రధాన కార్యదర్శి దేవర మల్లీశ్వరి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారని ఆమె తెలిపారు.

## అనాధాశ్రమానికి చేయూతనివ్వాలి

### ఉపముఖ్యమంత్రిని కలిసిన శనగల జగన్ మోహన్



కోదాడ, జూలై 29(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా. కోదాడ పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థకు చేయూతనందించి ఆదుకోవాలని ఆ సంస్థ నిర్వాహకులు శనగల జగన్మోహన్ ఉప ముఖ్యమంత్రి బట్టి. విక్రమార్కను కోరారు. ఆదివారం హైదరాబాదులోని ప్రజాభవన్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశ్రమంలో ఉంటున్న అనాధల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. గత 15 సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ దాతల సహకారంతో సేవా సంస్థను నిర్వహిస్తున్నామన్నారు. ఆశ్రమంలో అనాధలు, దివ్యాంగులు ఆశ్రయం పొందుతున్నారని వారికి ఆధార్ కార్డులు లేకపోవడంతో పెన్షన్లు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. అనాధల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి ఆధార్ కార్డులు,పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు కోదాడలో తమ సంస్థకు స్థలం కేటాయించి బిల్డింగ్ నిర్మించి ఇవ్వాలని కోరారు.

## క్రీడలతో విద్యార్థుల మేధాశక్తి పెరుగుతుంది

### రాడికల్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో క్రీడలను ప్రారంభించిన మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్

సూర్యాపేట ,జులై 29(వాయిస్ టుడేప్రతినిధి: విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మేధాశక్తి పెరుగుతుందని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆదివారం సుమంగళి ఫంక్షన్ హాల్ లో రాడికల్స్ చేస్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ 15 క్రీడలు చెస్, చిత్రలేఖనం వ్యాసరచన క్రీడల పోటీలను నిర్వాహకులు ఎడవెల్లి అనిల్ కుమార్ క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు క్రీడలలో 140 మంది చదరంగం చిత్రలేఖనం 225 మంది వ్యాస రచన పోటీలు 134 మంది క్రీడల్లో పాల్గొన్నారు క్రీడల్లో విజేతలుగా ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు షీల్స్ మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు అలాగే ఏ క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడల్లో భాగస్వాములైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎడవెల్లి ముత్తయ్య మాజీ ఎంపిటిసి సీతారాములు వేములకొండ శంకర్ గౌడ్ .విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## సాగర్ నీటిని విడుదల చేయాలి!

### లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి
### సిపిఎం నేత మేదరమెట్ల

కోదాడ/మునగాల ,జులై29. వాయిస్ టుడే ప్రతినిధి) నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ ఆయకట్టు కు, నీటిని విడుదల చేయాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎత్తిపోతల పథకాలు మరమ్మతులను పూర్తిస్థాయిలో చేపట్టి ప్రభుత్వమే నిర్వహించాలని ,సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం శ %శీ%బయ్య అధ్యక్షతన జరిగిన శాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు ఏం సైదులు, లింగయ్య ,వెంకన్న, బ్రహ్మం ,సైదులు, గురుమూర్తి, శేషగిరి, హుస్సేన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీతాల 'పంచాయితీ'

### – పంచాయతీ కార్మికుల ఆవేదన




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : పంచాయతీ కార్మికుల బ్రతుకులు అగమయ్య గోచరంగా మారాయి. తెల్లవారుజామునే రోడ్లపైకి వచ్చి చెత్తా చెదారాన్ని శుభ్రం చేస్తున్న వేళకు జీతాలు అందడం లేదు. గ్రామపంచాయతీ సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో పంచాయతీలలో స్పెషల్ అధికారులను నియమించారు. గ్రామ పంచాయతీలలో పనిచేసే పంచాయతీ కార్మికులు గత కొన్ని నెలలుగా జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీల లో పనిచేసే కార్మికులకు గత కొన్ని నెలల నుండి రావాల్సిన జీతాలు రాక కుటుంబ పోషణ భారం గా మారింది. మండల స్థాయి అధికారులు ఈ సమస్యపై ఏమాత్రం నోరు మెదపని తీరు అవలంబిస్తున్నారు. కొత్త ప్రభుత్వంలో అయిన జీతాలు సరైన సమయానికి వస్తాయని కోటి ఆశలతో చిరు ఉద్యోగాలతో చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్న పంచాయతీ కార్మికుల ఆశలు నిరాశలు గానే మిగిలిపోయాయి. ఉద్యోగ భద్రత లేని పంచాయతీ కార్మికులు జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు సైతం చేతులెత్తేసి కార్మికుల సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్టుగా చెబుతున్నారే తప్ప అధికారులకు కార్మిక సమస్యలు చేరవేయడంలో విఫలం అవుతున్నారనే చెప్పుకోవచ్చు. కుటుంబ పోషణ భారం అయిపోయి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు వాపోతున్నారు. చిరు ఉద్యోగులపై ప్రభుత్వం కరుణ చూపేది పోయి కన్నెర్ర చేయడం ఎందుకని పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో మురుగు, చెత్త, చెదరాలు లాంటివి తొలగించడంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న అన్నింటిని అధిగమించి పారిశుధ్యంలో గ్రామపంచాయతీలను అగ్రగామిగా నిలుపుతున్న వారిపై ఎందుకు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కరుణ చూపడం లేదు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి తమకు అందవలసిన జీతభత్యాలను సకాలంలో అందించాలని కార్మికులు కోరుతున్నారు.

# పోలవరం విలీన మండలాల్లోని నిరుద్యోగులను స్థానికులుగా గుర్తించాలి

## సిఎంకి ఆదివాసీ ఎంఎల్ఏల వినతి



భద్రాచలం, జూలై 29 (వాయిస్ టుడే) తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు ఆనాటి ఖమ్మం జిల్లాలో ఉన్న పోలవరం విలీన మండలాల్లోని నిరుద్యోగులను తెలంగాణ లో స్థానికులు గా గుర్తించాలని ఆదివాసీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి జిల్లా కు చెందిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కోరం కనకయ్య సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసి విలీన మండలాల్లో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న స్థానికత సమస్యను వివరించారు. రాష్ట్ర విభజనకు ముందు పోలవరం విలీన మండలాలలో చదివిన ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన నిరుద్యోగులను %యూూజ ూ=% ఆన్లైన్ దరఖాస్తులలో తెలంగాణలో స్థానికేతరాలుగా గుర్తిస్తుండటం తో వాళ్ళు ఉద్యోగాలు కోల్పోతునట్లు వివరించారు. వారి తల్లిదండ్రుల స్థానికత ఆధారంగా వారిని తెలంగాణ స్థానికులుగా గుర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక ఉత్తర్వులు ఇవడం ద్వారా నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేలు సిఎం నీ కోరారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 371D, 1975 అదేశానుసారం రాష్ట్రపతి ఉత్తర్వులు GO M.S. No.674, 25.07-09-2007 A. 2. 20-11-2017 GO.MS.No.171ని ఇచ్చి విభజనకు ముందు ఆంధ్ర ప్రాంత విద్యార్థులు తెల్లంగాణ ప్రాంతంలో చదివినప్పటికి వారి తల్లిదండ్రుల స్థానికత ఆంధ్ర ప్రదేశ్ నే కాబట్టి వారిని ఎపి లో స్థానికులుగా ఎపి ప్రభుత్వం గుర్తించినట్లు వివరించారు. విభజనకు ముందు ఉమ్మడి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఏడు పోలవరం ముంపు మండలాలలో చదివిన భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలకు చెందిన గిరిజన, గిరిజనేతర నిరుపేద నిరుద్యోగుల తెలంగాణలో స్థానికత సమస్యను గత ప్రభుత్వము పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఫలితం గా తెలంగాణ వచ్చి పదేండ్లు గడిచినాఈ సమస్య పరిష్కారం కాలేదనీ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ. నిరుద్యోగులు, వారి పూర్వీకులు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలలోనే పుట్టి పెరిగినట్లు గుర్తు చేసారు. వీరికి ప్రభుత్వ పరమైన గుర్తింపు ఆధారాలు, ఆధార్ నేషన్, ఓటు, ఆదాయ ధృవీకరణ పత్రములు తెలంగాణ రాష్ట్రం లోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టికల్ 3710, 1975 రాష్ట్రపతి ఉత్తర్వులు GO Ms. No. 67 తేదీ 017, 04 2007 ఆధారంగా ముంపు మండలాల్లో ఎక్కడ చదివినప్పటికీ వారిని , వారి తల్లిదండ్రుల స్థానికత ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక ఉత్తర్వులు ద్వారా స్థానికులుగా గుర్తించారాని తెలిపారు. అదే తరహాలో అప్పటి ఖమ్మం జిల్లాలోని పోలవరం ముంపు మండలాలలో విభజనకు ముందు చదివిన భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలకు చెందిన నిరుద్యోగులను వారి తల్లిదండ్రుల తెలంగాణ స్థానికతను ఆధారంగా ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చి వారిని తెలంగాణలో స్థానికులుగా గుర్తించాలని సిఎం నీ కోరారు. విషయం మొత్తం సానుకూలం గా విన్న సిఎం పరిశీలించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు తెలిపారు.

## మతతత్వ రాజకీయాలను తిప్పికొడదాం

### సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సోమయ్య



షాద్ నగర్ /వాయిస్ టుడే /జులై 29: షాద్ నగర్ :రాబోయే రోజుల్లో మతతత్వ రాజకీయానికి వ్యతిరేకంగా పోరాడావలసిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సోమయ్య అన్నారు ఈరోజు షాద్నగర్ నియోజకవర్గం ఈదులపల్లి గ్రామంలో కాకా గెస్ట్ హౌస్ లో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా జిల్లా శిక్షణ తరగతులను ప్రారంభమయ్యాయి ముందుగా పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్ ఎగరవేశారు అనంతరం సోమయ్య మాట్లాడుతూ దేశంలో మతశక్తశక్తులు రాజకీయ రంగంలో చొరబడుతూ సమాజాన్ని అభివృద్ధి చందనీయకుండా కులాల మధ్య మతాల మధ్య రాజకీయాలు చేసి అభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా మతత శక్తులు కోరుకుంటున్నాయని దానికి తిప్పి కొట్టేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ రాజు. జగదీష్. పగడాల యాదయ్య. శోభన్ .కవిత. నర్సిరెడ్డి. అంజయ్య . శ్రీను నాయక్ ఈశ్వర్ .కుర్మయ్య. వెంకటరమణ మహమ్మద్ బాబు లక్ష్మి .శంకర్ . రాజు .జగన్. ప్రణయ్ చరణ్ మరియు జిల్లా ముఖ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో 82,593 మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ,జూలై 29(వాయిస్ టుడే ప్రతినిధి.) ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం అమలు జిల్లాలో రెండు విడతలు కలిపి 82,593 రైతు కుటుంబాలకు రైతు రుణమాఫీ నిధులు మంజూరయ్యాయని, మొదటి విడతగా లక్ష రూపాయల లోపు 56,217 మంది రైతు కుటుంబాలకు 282.78 కోట్ల రూపాయలు మంజూరిగాక, సెకండ్ ఫేసులో లక్ష నుండి 1,50,000 వరకు రుణం తీసుకున్న 26,376 మంది రైతు కుటుంబాలకు 250 కోట్లు 30వ తారీఖున రైతులకు వారి ఖాతాలో జమ కానున్నాయని రెండు దఫాలుగా జిల్లాలో రైతులకు రుణమాఫీ కింద 532.78 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెండో విడత రుణమాఫీ పథకం అమలు రేపు ఉదయం 11 గంటలకు సూర్యాపేట లోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరంలో జరుగుతుంది కావున రైతులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులందరూ సకాలంలో హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.




## రోడ్డుపై గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు

చేవెళ్ల..జులై29(వాయిస్ టుడే)ఆర్ అండ్ బి వాళ్ళు చేయవలసిన పనులు ట్రాఫిక్ పోలీసులు చేస్తున్నారు.శంకర్పల్లి పట్టణంలో ఫతేపూర్ రోడ్ లో రోడ్డు మొత్తం గుంతల మయం కావడంతో వాహనదారులు ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో సోమవారం చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం ఆధ్వర్యంలో రోడ్డుపై పడ్డ గుంతలను ట్రాఫిక్ పోలీసులు పూడ్చారు.ఈ రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని దీంతో అక్కడ నిత్యం ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం ట్రాఫిక్ సిబ్బంది రోడ్డుపై పడ్డ గుంతలను పూడ్చడంతో స్థానికులు వారిని అభినందిస్తున్నారు. ఆర్ అండ్ బి వాళ్ళు చేయాల్సిన పనులు ట్రాఫిక్ పోలీసులు చేయడం అభినందనీయమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డును శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ జూలై 28 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు & బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి గారు ఇటీవల మరణించాగా సోమవారం నాడు అయన దశదిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో –ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ మరియు NSR గ్రూప్స్ అధినేత నాయినేని సంపత్ రావు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**హోటల్ ఆసియానాలో సమావేశమైన జర్నలిస్టులు**

**నేటి సమావేశంలో నూతనంగా చేరిన 29 మంది జర్నలిస్టులు**

**త్వరలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ**

**ప్రతి ఒక్క జర్నలిస్టుకు TUWJ (IJU) ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు**

**రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం**



షాద్ నగర్ /వాయిస్ టుడే /జులై 29 షాద్ నగర్: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం సామరస్య పూర్వకంగా పరిష్కారానికి కృషి చేస్తామని రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం పేర్కొన్నారు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో సోమవారం షాద్ నగర్ పట్టణంలోని హోటల్ ఆసియానాలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఐక్య కార్యాచరణ ద్వారా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకుందామని భవిష్యత్తులో యూనియన్ చేపట్టబోయే ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం అవుదామని సంగం బలోపేతం చేయడంతో పాటు అనంతరం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నూతన కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకుంటామని. ఈ సమావేశంలో చిన్న పత్రికల, పెద్ద పత్రికలు, సాటిలైట్ ఛానల్, కేబుల్ ఛానల్, యూట్యూబ్ ఛానల్ అనే తేడా లేదని జర్నలిస్టులు అందరూ ఒకే గొడుగు కిందికి వస్తారని టీయూడబ్ల్యూజే (ఐజేయు) గుర్తింపు కార్డు ఉన్న ప్రతి ఒక్కరు జర్నలిస్టు లేనని అన్నారు. త్వరలో ఒక కార్యాచరణ రూపొందించుకొని సంఘ బలోపేతం కొరకు సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించి పదవులు కేటాయించడం జరుగుతుందని ఈసారి సమావేశమైనప్పుడు టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్రస్థాయి నాయకుల తో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సంఘ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరూ ఏకతాటిపై నిలచి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పోరాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ 99టీవీ, అప్సర్ A6 టీవీ, నరేందర్ దృశ్యం టీవీ,రాకేష్ సిటీ కేబుల్, చలపతి రెడ్డి, ఇప్పలపల్లి యాదగిరి, బైరమోని మహేష్ ఆదాబ్ హైదరాబాద్, మల్లికార్జున్ సి మై టీవీ, శ్రీను స్టూడియో 18, అల్వాల్ దర్శన్ గౌడ్ తెలుగు సత్త, కుమార్ సేవాలాల్, సాబీర్ అమ్మన్యూస్, టీవీ, శ్రీకృష్ణ పోలీసు నిఘా, సాయినాథ్ రెడ్డి RTV, మల్లికార్జున్ ప్రజాదర్బార్, ముప్పిడి జగన్ నమస్తే భారత్, మల్లేష్ సిటీ కేబుల్, గణేష్ ఎన్ హెచ్ టి వి, శేఖర్ సికె న్యూస్, ఎండి రియాజ్ AP TS న్యూస్, బి.శ్రీకృష్ణ తెలుగు ప్రభ, ఎండి షకీల్ డెక్కన్ న్యూస్, కాజా షబ్బీర్ క్యాపిటల్ ఇన్ఫర్మేషన్, రమేష్ ఫోకస్ న్యూస్, రమేష్ అభి న్యూస్, గంతల నాగరాజు ప్రజాశక్తి, జగన్ ప్రజాతంత్ర, రమేష్ విజన్ ఆంధ్ర, మురళి డి9 టీవీ, శ్రీహరి రాజు V3 న్యూస్, యాదగిరి ఎస్10 న్యూస్, గిరిబాబు సిటీ కేబుల్ కొందుర్గు,లు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు “ఛలో హైదరాబాద్“



సూర్యాపేట జులై 29. వాయిస్ టుడే (ప్రతినిధి): కాంట్రాక్టు ఎజన్సీ లను రద్దు చేసి, కాంట్రాక్ట్ కార్మికులను, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ జులై 31 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా లో పాల్గొనాలని తెలంగాణ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ యం. రాంబాబు ఉద్యోగులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు హైదరాబాద్ లో ధర్నా జయప్రదం కోరుతూ పత్రికా ప్రకటన విడుదల చేసిన సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్టు విభాగంలో పని చేస్తున్న వారం దరికీ వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు.పి. యఫ్, ఈ. యస్. ఐ.,ఇన్సూరేన్స్ కల్పించాలని,ప్రమాద బీమా 10లక్షలు చెల్లించాలన్నారు.. మహిళలకు 6 మాసాలు ప్రసూతి సెలవు లు ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కొరకుప్రభుత్వం పై ఒత్తిడి తీసుక వచ్చే నిమిత్తం హైదరాబాద్ లో జులై 31న నిర్వహించే కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



## కాంట్రాక్ట్ వర్కర్స్‌కు ప్రమాద భీమా ప్రయోజనం కొరకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ అధికారులతో సమావేశం

### ఏరియా జిఎం ఎం షాలెం రాజు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జులై 29): సోమవారం న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ ప్రమాద బీమా వర్తించుట కొరకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ (విద్యానగర్ కాలనీ బ్రాంచ్) అధికారులతో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ అందరికీ నెలసరి జీతం హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ నందు ఖాతా కలిగి ఉండేలా చూడాలని అలా బ్యాంకు ఖాతా కలిగి ఉన్న ప్రతి సింగరేణి కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ కు 30 లక్షలు ప్రమాద భీమా ప్రయోజనం అర్హత కలిగి ఉంటారని తెలియజేశారు. సింగరేణి కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ కు అందించనున్న బీమా ప్రయోజనాలు

ప్రమాదంలో ఒప్పంద కార్మికుడు మరణించిన పక్షంలో రూ. 20 లక్షల బీమా సొమ్ము అందజేత.అలాగే డెబిట్ కార్డుని నెలలో ఒక్కరోజు ఉపయోగించినట్లయితే రూ. 10 లక్షల అదనపు బీమా. శాశ్వత, పూర్తి ప్రమాద వైకల్యం సంభవిస్తే రూ. 20 లక్షల బీమా సదుపాయం. శాశ్వత, పాక్షిక ప్రమాద వైకల్యం సంభవిస్తే రూ.20 లక్షల బీమా చెల్లింపు ఉద్యోగి ప్రమాదంలో చనిపోతే వారి పిల్లల చదువుల కోసం రూ. 4 లక్షల ఆర్థిక సాయం. ఉద్యోగి అనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకున్న పక్షంలో రోజుకు 1,000 రూపాయల చొప్పున 15 రోజుల పాటు ఆర్థిక సాయం లేదా ఏడాదిలో గరిష్టంగా 15 వేల రూపాయల సాయం. సింగరేణి కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ కు ఇస్తామని హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ అధికారులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జిఎం తోపాటు ఎస్.ఓ.టు జిఎం జి.వి.కోటిరెడ్డి, డిజిఎం(పర్సనల్), బి.శివకేశవరావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. రమేష్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ (విద్యానగర్ కాలనీ బ్రాంచ్) మేనేజర్, జి. ప్రదీప్, బ్రాంచ్ అకౌంట్ ఆఫీసర్ ప్రసాద్ పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

### పెచ్చులూడుతున్న హాస్టళ్లకు మరమ్మత్తులు చేయాలి...

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్

సూర్యాపేట ,జూలై 29(వాయిస్ టుడే ప్రతినిధి) పెండింగ్‌లో ఉన్న సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, ఏళ్ల తరబడి కొనసాగుతున్న హాస్టల్ భవనాలకు మరమ్మతులు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ హాస్టల్లో యాత్రలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ బి, ఏ2, బి2, కళాశాల వసతి గృహం మరియు బిసి బాలికల హాస్టల్ లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ లో విద్యార్థులకు సరిపడే విధంగా వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో కొనసాగుతున్న కొన్ని హాస్టల్లో పెచ్చులు ఊడి విద్యార్థుల పై పడే ప్రమాదం ఉందన్నారు వెంటనే వాటికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాల నిర్మించలన్నారు.హాస్టల్లో సౌకర్యాలు మెరుగుపరచడం కోసం ఎంపిక చేసిన స్పెషల్ ఆఫీసర్లు విద్యార్థుల మౌలిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.హాస్టల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే జనరేటర్ లేదా ఇన్వర్టర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. కొన్ని హాస్టల్లో కరెంటు పోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా అధికారులు చేయడం లేదన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలుతుండడంతో వెంటనే విద్యార్థులకు డాక్టర్ల ద్వారా హెల్త్ చెకప్ లు నిర్వహించాలని తెలిపారు.ప్రతి హాస్టల్లో మెడికల్ కిట్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్ జిల్లా నాయకులు దేవరకొండ గిరి, నెమ్మది మనోజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 30 జూలై 2024



## TMRPS ఆధ్వర్యంలో ఛలో డిల్లీ కరపత్రం విడుదల

### TMRPS రాష్ట్ర అధ్యక్షులు సిర్సనోళ్ళ బాల్ రాజ్ మాదిగ

మక్తల్ జులై 29 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ నియోజకవర్గం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు కరపత్రాలను విడుదల చేసి హాజరై మాట్లాడుతూ... ఆగస్టు 6, 7, వ తేదీల్లో TMRPS ఆధ్వర్యంలో హలోమాదిగ ఛలో డిల్లీ కార్యక్రమం కడ పత్రాలు విడుదల ABCD వర్గీకరణ పరిష్కారం కోసం చలోఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ఆగస్టు 6న దీక్ష,-7న ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు %ువీ౹ూ% వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ గారితో పాటు, రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లా అధ్యక్షులు జిల్లా నాయకత్వం హాజరు కానున్నాట్లు తెలిపారు. కావున ఈదీక్ష-ధర్నా పాల్గొనేందుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజు మాదిగ, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు ఎలుక బాలరాజు మాదిగ, మక్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ కర్రి అంజి మాదిగ, శివరాజు, పెద్ద అంజప్ప, కరీం చిన్న అంజప్ప, శ్రీనివాసులు, రవి, తిరుమలయ్య, మొగులప్పవార్డ్ కౌన్సిలర్, వెంకటప్ప, రుద్ర సముద్రం వెంకటప్ప, మారెప్ప, నాగేష్ ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానిని పరామర్శించిన చైర్మన్ జంగా



వాయిస్ టుడే, కాజీపేట: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జంగా వీరాభిమాని అశోక్ మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ స్టేట్ ఆయిల్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి అశోక్ ను దగ్గరకు తీసుకొని ఓదార్చారు. అశోక్ ను పరామర్శించినవారిలో 47వ డివిజన్ నాయకుడు సందెల విజయ్ కుమార్, సత్యవరం మధుకర్, గంగుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మద్దెల శోభారాణి, కృపా, విక్రాంత్, వంశీ, చింటూ, బాసు, అజార్, కాసర్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయ స్థానాలలో రిజర్వేషన్లు అమలు చేయాలి

### జేఎంఎం జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్

తొర్రూరు, జూలై 29 వాయిస్ టుడే: న్యాయస్థానాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు అనపర్తి నాగేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై సంఘం జిల్లా అధికార ప్రతినిధి చిట్టమల్ల మహేష్, టిఎంజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ లతో కలిసి భాస్కర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో మాల,మహార్ అనుబంధ కులాల సంక్షేమ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళితులను విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ ను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ చట్టం తీసుకురావాలన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేసే పాలకులు కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని కోరారు.అనేక జాతీయ స్థాయి డిమాండ్ల పరిష్కారం కోసం జాతీయ మాల మహానాడు ఢిల్లీ వేదికగా గొంతెత్తి పోరుబాటకు సిద్ధమైందన్నారు.ఆగస్టు7,8,9 తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలో సామాజిక చైతన్య దీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు మాల బిడ్డలు బీసీలు పెద్ద ఎత్తున హాజరై చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కోరారు.ఆగస్టు 1న మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి జిల్లాలో ఉన్న మాలలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు గార అనిల్,జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం,మాల యువత జిల్లా నాయకులు ఎనమాల రాకేష్,నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ స్థానిక యనమల శ్రీనివాస్ కిరణ్ రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత విడుదల రైతు రుణ మాఫీ ఈ నెల 30న ప్రారంభం



వరంగల్ జూలై 29 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ లక్షన్నర లోపు రెండో విడత నిధులను విడుదల చేయుటకు ఈ నెల 30 తారీకు మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం చే ప్రారంభించడం జరుగుతుందని ఇందుకుగాను 30 తారీకు రోజు మధ్యాహ్నం 12 గంటలకు వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, వరంగల్ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరుగుచున్నది. కావున సంబంధిత గౌరవ ప్రజా ప్రతినిధులు, ఎంపికచేసిన అర్హులైన రైతులు మరియు సంబంధిత అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి డి ఉష తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై విచారణ జరపాలి

**నగరంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములకు ప్రహారీలు నిర్మించాలి**

**బిఆర్ఎస్ నాయకులే ప్రజల, ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు**

**హనుమకొండలో పార్క్ స్థలంలో బిఆర్ఎస్ కార్యాలయం నిర్మాణం**


**పార్టీ కార్యాలయానికి బిఅరఎస్ పేరుతో అనుమతులు**

**బిఆర్ఎస్ నాయకులు పునిథులుగా మాట్లాడుతున్నారు**

**వరంగల్ స్మార్ట్ సిటీకి రూ.180కోట్ల నిధులు సంతోషకరం**

**కార్పొరేషన్ లో జీతాలు, వాహనాల మరమ్మత్తుకు నిధులు లేని స్థితి**

**అసెంబ్లీలో ఎమ్మెల్యే నాయిని..**



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని సభ ద్వారా సంబంధిత సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఐదవవ రోజు అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25బడ్జెట్ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు..

వరంగల్ కార్పొరేషన్ పరిధిలో గత పాలకుల పరిపాలన వలన చాలా వరకు నాళాలు, చెరువులు, కుంటలు మునిగిపోతున్నాయి. నేను ఎమ్మెల్యే అయిన తరువాత ఆర్టీఏ ద్వారా కొన్ని విషయాలను సేకరించగా ఎన్నో నిజాలు బయటకు వచ్చాయన్నారు. చాలా చోట్ల పూర్తి స్థాయి ప్రభుత్వ భూములు కబ్జాలు చేసిన పరిస్థితి నగరంలో ఉందని.. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం పరమైన ఆస్తులు కానీ, భూములను కానీ వెంటనే జప్తు చేసుకుంటూ వాటి రక్షణ కోసం ప్రహరీ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ప్రజల చేత ఎన్నుబడిన నాయకులే ప్రజల, ప్రభుత్వ ఆస్తులను(భూములను) కబ్జాలు చేయడం చాలా భయానక పరిస్థితి అని నాయిని అన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో ఒక జీవో తీసుకుని వచ్చి రాష్ట్రంలోని 28జిల్లాకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాల నిర్మాణం కోసం ఆనాటి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకొన్నదని తెలిపారు. అందులో భాగంగా వరంగల్ కలెక్టర్ ఆనాటి ప్రజా ప్రతినిధులకు ప్రొసీడింగ్స్ ఇచ్చారన్నారు. కేటాయించిన భూమి తమకు వద్దని బిఆర్ఎస్ నాయకులు తిరిగి కలెక్టర్ ని కోరారు కానీ ఎక్కడ భూమి కేటాయించక ముందే అదే సర్వే నంబర్ లో గల పార్క్ స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మించారని అసెంబ్లీ సాక్షిగా సాక్షాలను చూపిస్తూ తెలిపారు. హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఎటువంటి అనుమతులు లేవని,టాక్స్ లు కట్టడం లేదన్నారు. కార్పొరేషన్, కుడా, కలెక్టర్ కార్యాలయం నుంచి కావాల్సిన దస్త్రాలను సేకరించిన క్రమంలో పూర్తిగా ప్రభుత్వ పరమైన పార్క్ స్థలంలో అన్యక్రాంతం చేసి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కట్టారు అని నాయిని పేర్కొన్నారు. నిర్మించిన కార్యాలయానికి విద్యుత్తు సరఫరా ఉన్న క్రమంలో వినియోగదారుని పేరు బిఆర్ఎస్ అని, తండ్రి పేరు బిఆర్ఎస్ అని అనుమతులు బిఆర్ఎస్ నాయకులు తీసుకున్నారన్నారు.

బిఅరఎస్ నాయకులు గత తప్పుడు చరిత్రలను మరిచి పునిథులుగా సభలో మాట్లాడటం మా లాంటి నూతన సభ్యులకు సభ ద్వారా వారు నేర్పే మాటలు ఇవేనా...?? అని ప్రతిపక్షాలను నాయిని ప్రశ్నించారు. పార్క్ కు కేటాయించిన స్థలంలో లో సుప్రీం కోర్టు ఆదేశాలను పక్కన బెట్టి మరి నిర్మాణాలు చేపట్టారని.. గతంలో మేము అధికారంలో ఉన్న సమయంలో నేను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పటికి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి జీవో ఉంది కదా అని దాదాపు 20సార్లు కలెక్టర్ ని కోరడం జరిగింది. ఎన్ని సార్లు తిరిగిన గజం కూడా ఇవ్వలేదని నాయిని అన్నారు. ప్రసంగంలోని ప్రతి అంశాన్ని ప్రత్యక్ష ఆధారాలు చూపిస్తూ ఎమ్మెల్యే నాయిని మాట్లాడారు.

మున్సిపల్,స్మార్ట్ సిటీ, దేవాలయ అభివృద్ధి, సమీకృత మార్కెట్ మరియు వైకుంఠ దామాలకు నిధులు కేటాయించడం పట్ల సభ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. గతంలో కేటించిన నిధులతో 47 శాతం ఖర్చు చేయకుండ ఉన్న స్థితులలో ఈ సారి అదనంగా నిధులు కేటాయించడం చాలా శుభ పరిణామం అని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కి రూ.50కోట్లు, ఖమ్మం మున్సిపల్ కి రూ.30 కోట్లు, వరంగల్ స్మార్ట్ సిటీకి రూ.180కోట్లు, కరీంనగర్ స్మార్ట్ సిటీ కి రూ.100కోట్లు, సమీకృత మార్కెట్ ల అభివృద్ధి కోసం రూ.100కోట్లు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి కోసం 100కోట్లు, వైకుంఠ దామాలకు రూ.75కోట్లు, పరిపాలక సంఘాల రూపకల్పనకు రూ.114కోట్లు మరియు హైదరాబాద్ అభివృద్ధి కోసం బడ్జెట్ లో 10000కోట్లు కేటాయించడం చాలా సంతోషకారమని అన్నారు. గతంలో ప్రజలు ఎదుర్కున్న ఇబ్బందులను మన ప్రజా ప్రభుత్వ హయాంలో సరిచేయాల్సిన బాధ్యత మన పై ఉందని సభకి ఎమ్మెల్యే మనవి చేశారు. పట్టణ నగరాల్లో మరీ ముఖ్యంగా వరంగల్ మహా నగరంలో సగటు మానవుని కలల సౌధమైన ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో కారణం చేత చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వానికి తెలియజేశారు. అప్పటి జీవో కారణంగా ఇప్పటికి కూడా 25సార్లు అపరాధ రుసుములు కట్టే పరిస్థితి నెలకొంది దానివలన వారు ఎటువంటి ఆదరణ, న్యాయం లేక దిక్కుతోచని స్థితిలో నగర వాసులు ఉన్నారన్నారు. అటువంటి కుటుంబాలకు ప్రభుత్వం ఒకే దఫా రుసుములు చెల్లించడమా లేక ప్రత్యామ్నాయ మార్గాలు ఏమైనా ఉంటే ప్రభుత్వం సత్వర నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

కార్పొరేషన్ పరిధిలో జీతాలు ఇవ్వడానికి,సానిటైజేషన్ మరియు వాహనాల మరమ్మత్తులకు కూడా నిధులు లేవనే స్థితిలో ఉన్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో టాక్స్ లమ ఆన్లైన్ ద్వారా చెల్లించడం చేత నేరుగా హైదరాబాద్ లో జమ చేస్తే హైదరాబాద్ కేంద్రంగా నామమాత్రంగా నిధులు తిరిగి కార్పొరేషన లకు కేటాయించడం వలన లాభాల బాటలో ఉన్న చాలా కార్పొరేషన్ లు ఈ రోజు నష్టాల బాటలో ఉన్నాయని తెలిపారు. గడిచిన పదేళ్ల కాలంలో ఎందరో నాయకులు వరంగల్ రావడం రాష్ట్రలో అతిపెద్ద రెండో నగరం అని ప్రగల్భాలు పలికి పోయారే తప్ప ఏ రోజు కూడా ఒక్క రూపాయి కెటించిన దాఖలాలు లేవన్నారు ఎమ్మెల్యే నాయిని. ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు అత్యవసర నిధులను విడుదల చేయాలనుకుంటే చాలా ఇబ్బంది పడాల్సి వచ్చిందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు.

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

### పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహ రావు




తొర్రూరు, జూలై 29 వాయిస్ టుడే: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నందీశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్ లో తక్కువ నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ విద్యాసంస్థలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా లభిస్తుందని ప్రభుత్వాలను ప్రశ్నించారు.? ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా సంస్థల్లోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చొరవ చూపాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్, రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరల కనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు నెలకు 2500 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం పి.డి.ఎస్.యు. తొర్రూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తొర్రూరు డివిజన్ అధ్యక్షులుగా బి. నందీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా రామ్ చరణ్, ఉపాధ్యక్షులుగా లోకేష్, సహాయ కార్యదర్శిగా గణేష్, కోశాధికారిగా నరేందర్, సభ్యులుగా వీరన్న, సిద్ధు, రవీందర్, డి .సాయి, ఎల్. సుమన్, బి.రవీందర్, సాగర్ తదితరులు ఎన్నికయ్యారు.




## నేషనల్ హ్యూమన్ రైట్స్ అవార్డ్ ఫంక్షన్‌ను విజయ వంతం చేయండి

### కర పత్రాలు ఆవిష్కరిస్తున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్,టీం-సభ్యులు,

తొర్రూర్ జూలై 29 వాయిస్ టూడే: మహబూబాబాద్ జిల్లా జూలై 28 న ఆదివారం అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ లో ఈ రోజు జాతీయ మానవ హక్కుల న్యాయ సేవ సంఘం అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ చేతుల మీదు గా ఆగస్టు 30 వ తారీఖు జరిగే నేషనల్ హ్యూమన్ రైట్స్ అవార్డ్స్ ఫంక్షన్ ను హైదరాబాద్ లో జరిగే ఫంక్షన్ ను విజయ వంతం చేయాలని సభ్యుల కు స్వచ్ఛంద సేవా సంస్థ ల కు పిలుపు నిచ్చారు, కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర-ట్రెజరర్,ఎస్.నవీన్.మహబూబాబాద్ జిల్లా తాళ్ల ఉపేందర్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు, వాణి, సంధ్య, నాగమణి, నెల్లికుదురు-మండలం, సురేష్, యాకయ్య, నవీన్, జి.కృష్ణ, తదితరులు,పాల్గొన్నారు.

## సైదాంతిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి

వరంగల్ జూలై 28 (వాయిస్ టుడే ప్రతినిధి) సిపిఐ జిల్లా కార్యాలయం తమర భవన్ లో సోమవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథి సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి హాజరైనారు కార్యక్రమం లో అయన మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండల సమితి ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోని పి ఆర్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఈ నెల 30,31 రెండు రోజులపాటు సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాస్ రావు హాజరుకానున్నారని ఈ శిక్షణ తరగతులలో 200 మంది సిపిఐ ప్రతినిధులు పాల్గొంటారని ఈ శిక్షణ తరగతులలో సమకాలిన రాజకీయ పరిస్థితులపై సమాజంలో పేరిగి పోతున్న మతోన్మాదంపై లౌకికవాదంపై మార్క్సిజం అంటే ఏమిటి అనే అంశాలపై లోతైన శిక్షణ తరగతులు ఉంటాయని ఈనాడు సమాజంలో




జరుగుతున్న దుష్పరిణామాల పైన వక్తలు మాట్లాడతారని రానున్న కాలంలో ఈ సమాజ మార్పు కోసం మతోన్మాదం పై ఎలా పోరాడాలో అదేవిధంగా సమ సమాజ స్థాపన కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త చేయాల్సిన పోరాటాలు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేయాల్సిన పోరాటాలు చర్చకు వస్తాయని రానున్న కాలంలో ప్రజా సమస్యల కోసం కమ్యూనిస్టు కార్యకర్తలను తీర్చిదిద్దే విధంగా ఈ శిక్షణ తరగతులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ సహాయ కార్యదర్శి ఓర్సు రాజు కార్యవర్గ సభ్యులు ఎండి అక్బర్ పాషా కౌన్సిల్ సభ్యులు ఎండి యాకోబ్ రాజేందర్ పాల్గొన్నారు.